# కులగణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి



మాట్లాడుతున్న ఎంపిడివో అపర్ణ

షాబాద్, అక్టోబర్ 30, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీ డీవో అపర్ణ, మండల ప్రత్యేకాధికారి శ్రీనివా సులు అన్నారు. షాబాద్ ఎంపీడీవో సమావేశ మందిరంలో బుధవారం కులగణన సర్వేపై అధికారులతో సమావేశాన్ని నిర్వహిం చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే నవం బర్‌లో చేపడుతున్నట్లు తెలిపారు. సర్వే కోసం ఏమ్యూనినేటర్లు, ఏమ్యూనిటర్లు బ్లాక్ హౌస్, లిస్టింగ్ ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో వీరాసింగ్, బీఎల్ వోలు తదితరులు ఉన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# రాజ్యాంగం కల్పించిన గొప్ప వరం పౌరహక్కులు : ఎస్ఐ గిరి



పెద్దేముల్, అక్టోబరు 30, ప్రభాతవార్త: రాజ్యాంగం కల్పించిన అతి గొప్ప వరం పౌరహక్కులని పెద్దేముల్ ఎస్ఐ గిరి అన్నారు. బుదవారం పెద్దేముల్ మండల కేంద్రంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గిరి మాట్లాడుతూ పౌర హక్కులను కాపాడి, ప్రతి పౌరుడికి న్యాయం చేయవలసిన భాధ్యత అధికారులపై ఉందని అన్నారు. న్యాయం, ధర్మం, స్వేచ్ఛ, అవకాశాలు అభ్యున్నతి అనేది కేవలం కొందరికి, కొన్ని వర్గాల వారికి వర్తించకుండా సమాజంలో ఉండే ప్రతి ఒక్క రికి సమాన అవకాశాలు కల్పించేలా పౌరహక్కులు ఉన్నాయని అన్నారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌరహక్కులపై ప్రతిఒక్కరు అవగాహన కలిగియుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సైమన్, పౌరసరపరాల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ స్ఫూర్తి.. పరుగులో కీర్తి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి



10కె రన్‌ను ప్రారంభిస్తున్న పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 30) : స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలకు తెగించి పోరాడిన అద్భుత శక్తి.. పాలనలో తనదైన ముద్ర వేసిన యుక్తి..నవతరాలకు స్ఫూర్తి.. భారతావనికి చెరగని కీర్తి అందించిన మహా వ్యక్తి సర్ధార్ వల్లభభాయ్ పటేల్ అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం పటేల్ జయంతిని పురస్కరించుకొని ఫరూఖ్‌నగర్ మండలంలోని రాయికల్ గ్రామ గురుకుల కళాశాల విద్యార్థులు పది కిలోమీటర్లు నిరవధికంగా పరుగులు పెట్టి ఆదర్శాన్ని చాటారు. జాతీయ ఐక్యత దినం పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమంలో జ్యోతిరావు పూలే పేరిట ఉన్న ఈ కళాశాలలో సర్ధార్ పటేల్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన పరుగు అలరించింది. కళాశాల మొదలుకొని షాద్‌నగర్ పట్టణంలోని పురవీధుల గుండా ఈ పరుగు సాగింది. రైల్వేస్టేషన్, బస్టాండ్‌లో సైతం పరుగులు తీసిన విద్యార్థులు సర్ధార్ పటేల్‌కు దేశ సమైఖ్యకు అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ నిజాం కోరల్లో చిక్కుకున్న తెలంగాణ రాష్ట్రానికి హైదరాబాద్ సంస్థానం నుంచి విముక్తి కల్పించిన మహోన్నతుడు సర్ధార్ పటేల్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ రెడ్డి, డిప్యూటీ వార్డెన్ రవికుమార్, ఏటీపీ కాశప్ప, అధ్యాపకులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం సేకరణపై సమీక్షా సమావేశం

## అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,
అక్టోబరు 30, ప్రభాతవార్త



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,పాల్గొన్న జిల్లా సంబంధిత అధికారులు

వరి ధాన్యం సేకరణపై సంబంధిత అధికారులతో మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సమీక్షించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో వరి ధాన్యం సేకరణ విషయంపై, కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాట్లపై జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి జిల్లా పౌరసరఫరాల మేనేజర్ ఎల్.సుగుణబాయి, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, జిల్లా కోఆపరేటీవ్ అధికారి వెంకట్‌రెడ్డి, వివిధ సొసైటీల చైర్మన్లు, దాన్యం సేకరణ కేంద్రాల ఇన్‌చార్జిలతో, రైస్‌మిల్లుల యజమానులతో జిల్లాలో వానాకాలం 2024-2025సంవత్సరానికి సంబంధించి ధాన్యం సేకరణపై సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొదటి సారిగ రాష్ట్రంలో రేషన్‌కార్డుదారులకు జనవరి 2025నుంచి సన్నబియ్యం పంపిణీ చేయటానికి నిర్ణయించిందన్నారు.ఇందులో భాగంగ రైతుల నుంచి క్వింటాలుకు అదనంగ రూ.500బోనస్‌తో సన్న ధాన్యంను కొనుగోలు చేయటానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. ఎఇఓలు ముందస్తుగా రైతులను తడి, తాలు, దుమ్ము లేకుండ తూర్పారపట్టి, ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలని రైతులను చైతన్య పర్యాలని ఆయన ఆదేశించారు. దీనికి సంబంధించి పలు అంశాలపై చర్చించారు. కొనుగోలు కేంద్రాల్లో సన్నవడ్లకు, దొడ్డు వడ్లకు ప్రత్యేకంగ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఆ వడ్ల లోడులను వేరువేరుగా పంపాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. రైస్‌మిల్లుల యాజమానులు కూడ సన్నవడ్ల విషయంలో రిజిష్టర్స్ ప్రత్యేకంగ పెట్టాలన్నారు. రైతులకు దాన్యం అమ్మిన 48గంటల్లో నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో రూపాయలు జమచేయటం జరుగుతుందన్నారు. సంబంధిత అధికారులు అందరు సమిష్టిగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకరావాలని, రైతులకు ఇబ్బందులు కలుగకుండ చూడాలని అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. జిల్లా సంబంధిత అధికారులు, పలు సొసై టీల చైర్మన్లు, రైస్‌మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి

## చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

షాబాద్, అక్టోబర్ 30, ప్రభాతవార్త : ప్రపంచ దేశాలు మొత్తం భారత్ వైపు చూస్తున్నాయని, ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో దేశం అభివృ ద్ధి చెందుతుందని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని రేగడిదోస్వాడ గ్రామంలో మాజీ సర్పంచులు మధుసూ దన్‌రెడ్డి, రమేష్‌లతో పాటు గ్రామస్థులు బీజేపీ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ.... ప్రపంచ దేశాలు మొత్తం భారత్ వైపు చూస్తున్నాయని, ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. బీజేపీ సభ్యత్వ నమోదులో దేశంలో అగ్రస్థానంలో ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా కార్యకర్తలు చూడాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, ప్రభాకర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, మండల అధ్యక్షులు కిరణ్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మాణెయ్య, బీజేవైఎం స్వచ్ఛ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మహేందర్, బీజేవై ఎం మండల అధ్యక్షులు మహేష్,నాయకులు రవీందర్‌రెడ్డి, నారాయణ, పీస రి సతీష్‌రెడ్డి, రాఘవేందర్, ఉపేందర్, విజయ్, సురేష్, రవిచారి, ప్రశాం త్, యాదీష్, అరుణ్, మాధవరెడ్డి, రవీందర్‌రెడ్డి, బాల్‌రాజ్, శ్రీధర్, రవి, విఠలయ్య తదితరులు ఉన్నారు.

# మేడ్చల్ రైతు సంఘం నూతన అధ్యక్షులుగా సంజీవరెడ్డి



కలెక్టరేట్‌లో జిల్లా రైతు సంఘం నూతన అధ్యక్షులుగా ముద్దం సంజీవరెడ్డి, కార్యవర్గం ఎన్నికైన వారిని సన్మానించిన దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 30, ప్రభాతవార్త

మేడ్చల్ జిల్లా నూతన రైతు సంఘం అధ్యక్షులుగా ముద్దం సంజీవరెడ్డి (అలియాబాద్) ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా వంగ పెంటారెడ్డి (పోతారం) ఎన్నికయ్యారు. అదే విధంగ జిల్లా రైతు సంఘం నూతన కార్యవర్గంను రైతులు ఎన్నుకున్నారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా రైతు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. జిల్లా రైతు సంఘం నూతన అధ్యక్షులుగా ముద్దం సంజీవరెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులుగా వంగ పెంటారెడ్డి (పోతారం), ఉపాధ్యక్షులుగా సింగం అంజనేయులు, కేతావత్ సుధాకర్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బండి జగన్నాదం, సహాయ కార్యదర్శులుగా ఎడ్ల సుధాకర్‌రెడ్డి, సింగం నర్సింగ్‌రావు, గంట గౌరిశంకర్, జగన్‌మోహన్‌రెడ్డి, కోశాధికారిగా సంగిశెట్టి అంజనేయులు, కోఆర్డినేటర్లుగా తాళ్ల నర్సింహ్మారెడ్డి, ఉపాధి హామీ పథకం కోఆర్డినేటర్లుగా చెల్కల రాంరథన్, గోలిపల్లి సుదర్శన్‌రెడ్డి, బుద్ధి రాజు, ఎర్ర సత్యనారాయణ, మేడబోయిన శేఖర్, ఎన్ఆర్ఐగా ఎం. శ్రీకాంత్‌రెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టరేట్‌లోని వ్యవసాయ కార్యాలయంలో జిల్లా రైతుసంఘం నూతన కార్యవర్గంను పలు రైతు సంఘాల రైతులు పాల్గొని ఎన్నుకున్నారు. ఆ తరువాత నూతనంగ ఎన్నికైన జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ముద్దం సంజీవరెడ్డిని, గౌరవాధ్యక్షులు వంగ పెంటారెడ్డిలను, నూతన కమిటీ వారిని, కార్యవర్గంను పలువురు రైతులు సన్మానించారు.

# పేదోళ్ల ఇళ్లు కూలగొట్టి.. పెద్దోళ్ల ఇళ్లను కాపాడతారా..

## ఇదేనా హైడ్రా పనితీరు..? : రాంబల్ నాయక్

షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 30) : హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీల ఇళ్లను కూలగొట్టి బడా కంపెనీలకు సంబం ధించిన కట్టడాలను కాపాడుతున్నారని, ఇదెక్కడి న్యాయమని, పేదవాళ్లు అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చిన్నచూపా అని షాద్‌నగరన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంబల్ నాయక్ ప్రశ్నించారు. కోమటికుంట చెరువులో వాసవి అర్బన్ బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టిందని, ఇది ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉన్నట్లు ఇరిగేషన్ శాఖ రెండు నెలల క్రితమే తేల్చి చెప్పిందని, కానీ గడువు దాటి నెల రోజులు గడుస్తున్నా వాసవి గ్రూపుకు సంబంధించిన కట్టడాలను కూల్చకపోవడం వెనక దాగివున్న మర్మమేమిటో స్పష్టంగా అర్ధమవుతుందని అన్నారు. ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా ఒకదేశం మరో దేశంపై బాం బులతో దాడిచేసినట్లుగా బుల్డోజర్లతో పేదవాళ్ల ఇళ్లపైన దాడి చేసి ఇళ్లను కూల్చివేస్తున్నారని పేర్కొన్నారు. వాసవి అర్బన్ కన్‌స్ట్రక్షన్ ఎఫ్.టీ.ఎల్., బఫర్ జోన్‌లో ఉన్నాయని, వాటికి సంబంధించిన వాస్తవాలను వెలికితీసి ప్రభుత్వానికి, హైడ్రాకు సమర్పిస్తా మని రాంబల్ నాయక్ తెలిపారు. ఎఫ్.టీ.ఎల్, బఫర్ జోన్‌లో న్న బడా కంపెనీలకు సంబంధించిన బిల్డింగులను కూల్చివేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని యెడల ఎల్‌హె చ్‌పీఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.



# ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేపై శిక్షణ

## అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



శిక్షణలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

కొడంగల్,అక్టోబర్ 30ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతుల,షెడ్యూల్ కులాలు,షెడ్యూల్ తుగల,ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై బుధవారం కొడంగల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల ప్రత్యేకాధికారి జ్ఞానేశ్వర్‌తో కలిసి అదనపు కలెక్టర్ సూపర్‌వైజర్‌లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ శిక్షణలో సర్వే ఎలా నిరక్వహించాలని, డేటాను ఎలా సేకరించాలి,సర్వేలో ఎదురైయ్యే సాధారణ సమస్యలను ఎలా పరిష్కరించాలి అనే అంశాలపై అదనపు కలెక్టర్ సూచనలు,సలహాలు అందించారు.ఎన్యూమరేటర్‌లు తమకు కేటాయించిన ఈబీలో ప్రతి కుటుంబ జాబితాను క్రమపద్దతిలో తయారు చేసి ప్రతి కుటుంబానికి సంబందించిన ప్రాధమిక సమాచారం సేకరించాలన్నారు.అనంతరం హౌసింగ్ లిస్ట్ ప్రకారం ప్రతి ఇంటి ముఖ ద్వారానికి పక్కన స్టిక్కర్‌ని అతికించాలని అన్నారు.ఎన్యూమరేటర్‌లు ప్రతి ఇంటిలోని వారితో గౌరవంగా మాట్లాడాలని సూచించారు.ఎన్యూమరేషన్ సమయంలో కుటుంబ యజమాని నుంచి సేకరించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచబడుతుందన్నారు. ఎన్యూమరేషన్‌లో నింపిన షెడ్యూల్ ఫారాలను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు.ఎన్యూమరేటర్ నిర్దేశించిన డేటా ఎంట్రీ కేంద్రానికి వచ్చి అపరేటర్‌తో డేటా ఎంట్రీని పూర్తి చేయించాలన్నారు.సూపర్‌వైజర్‌లు ఫీల్డ్‌లో ఎన్యూమరేటర్‌ల పనితీరును పర్యవేక్షించి అవసరమైన సహాయాన్ని అందించాలన్నారు.ఎన్యూమరేటర్‌లు సేకరించిన డేటాలో 10శాతం రాండమ కుటుంబాలను ఎంచుకొని ఆయా ఇండ్లను సందర్శించి డేటాను తిరిగి తనిఖీ చేయాలన్నారు.సర్వే ప్రక్రియలో కింది స్దాయి ఎన్యూమరేటర్‌లకు మార్గదర్శకంగా వ్యవహరిస్తు సహాయం అందించాలన్నారు.సర్వేను సమర్దవంతంగా నిర్ణీత సమయంలో పూర్తి చేయడానికి కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.శిక్షణలో భాగంగా సర్వేకు సంభందించిన నిర్ణీత ఫారాలను ఏ విధంగా పూర్తి చేయాలనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.కార్యక్రమంలో తహశీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీఓ ఉషశ్రీలతో పాటు సూపర్‌వైజర్‌లు,ఎన్యూమరేటర్‌లు తదితరులు పాల్గొన్నారు.

### అఖిలపక్ష నాయకులతో సమావేశం

ఓటరు జాబితాలో మార్పులు చేర్పులతో పాటు 18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సూచించారు.బుధవారం స్దానిక తహశీల్దార్ కార్యాలయంలో అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ విజయ్‌కుమార్,అఖిలపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# విజయోత్సవ సభకు తరలి రావాలి

## టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగయ్య మాదిగ



కరపత్రాలను విడుదల చేస్తున్న టీఎమ్మార్పీఎస్ నేతలు

షాద్‌నగర్‌రూరల్, అక్టోంబర్ 30, (ప్రభాతవార్త) : వచ్చే 6న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగే ఎస్సి వర్గీకరణ విజయోత్సవ సభకు టీఎమ్మార్పీఎస్ నాయకులు, విద్యార్థి సంఘాలు, మాదిగ మహిళా సంఘాలు తదదితర నేతలు భారీగా తరలి రావాలని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపాగ జంగయ్య మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం షాద్‌నగర్ పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో టీఎమ్మార్పీఎస్ నేతల ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గణేష్ దేవాలయం ఉర్దూగర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభకు టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు సిర్సనోళ్ల బాల్‌రాజ్ మాదిగ తదితర అగ్రనేతలు హాజరవుతున్నారని, రంగారెడ్డి జిల్లా నుంచి సహితం భారీ ఎత్తున సభకు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కర్రే కృష్ణయ్య, గాదెపాగ ప్రకాశ్‌బాబు, పి.కృష్ణయ్య, జె.రవి, డి.సందీప్, బాలస్వామి, అభిషేక్, మురళీ, ముకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే బిసిల అభివృద్ధి సాధ్యం

## మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్



నూతనంగా ఎన్నికైన నేతలతో రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్

షాద్‌నగర్‌రూరల్, అక్టోంబర్ 30, (ప్రభాతవార్త) : కులాలకు అతీతంగా బీసీలంతా ఏకమైతేనే బీసీల అభివృద్ధి సాధ్యమవుతుందని, బీసీల అభివృద్ధికి ప్రతి బీసీ బిడ్డ కదలిరావాలని బీసీ మహాసభ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. షాద్‌నగర్ పట్టణంలోని అతిథిగృహంలో బీసీ మహసభ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీసీ మహసభ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్, మహిళ విభాగం రాష్ట్ర నాయకురాలు రాజ్యలక్ష్మీ తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీసీ మహాసభ సంఘంలోని యువత, కార్మిక తదితర విభాగాలకు నూతన అధ్యక్షులను నియమించి పత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పోరాడి తెచ్చుకున్న తెలం గాణలో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే పరిగణించి తమస్వార్థ్యం కోసం వాడుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయంలో బీసీలను విస్మరించారని ఆయన ఆరోపించారు. అరకొరగా పథకాలను అందజేసి బీసీలను విభజించి పాలన కొనసాగించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైన బీసీలను పట్టించుకుంటుందా అంటే అది లేదని, గత ప్రభుత్వం అరకొరగా అందజేసిన పథకాలను పూర్తిగా అమలు చేయకుండా బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇకనైనా బీసీలంతా ఏకమవుదామని మన అభివృద్ధికి, భవిష్యత్ తరాలకు అండగా నిలబడుదామని ఆయన పిలుపునిచ్చారు.

### యువత, కార్మిక విభాగాలకు నూతన అధ్యక్షుల ఎంపిక

బీసీ మహాసభ యువత విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా శ్రీధర్‌వర్మ, ప్రధాన కార్యదర్శిగ సంపంగి శ్రీశైలం, రాష్ట్ర ఉపాధ్యాక్షులుగా కళ్యాణ్ కార్ జహంగీర్‌ను, బీసీ మహాసభ కార్మిక విభాగం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులుగా జగన్‌గౌడ్, టింగికార్‌రాజు రాష్ట్ర కార్యదర్శి ధర్మకారి గోపాల్‌జీ, రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శులు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారికి రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్, మహిళ విభాగం రాష్ట్ర నాయకురాలు రాజ్యలక్ష్మీ వారిని ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో బీసీ మహా సభ కార్మిక రాష్ట్ర నేత కృష్ణాజీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనపాటి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

### పశువుల ఆసుపత్రికి నూతన భవనాన్ని మంజూరు చేయాలి

షాబాద్, అక్టోబర్ 30, ప్రభాతవార్త : రేగడి దోస్వాడ పశువుల ఆసుపత్రికి నూతన భవనాన్ని మంజూరు చేయాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని పశువైద్యాధికారి చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. బుధవారం మండల పరిధిలోని రేగడిదోస్వాడ గ్రామానికి వచ్చిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ గత 25ఏళ్ల క్రితం గ్రామంలో నిర్మించిన పశువైద్య భవనం శిథిలావస్థకు చేరుకుందన్నారు. సుమారు 20 గ్రామ పంచాయతీల పరిధిలో పశువైద్య సేవలు అందిస్తున్న రేగడిదోస్వాడ ఆసుపత్రి భవనం, మౌలిక వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొవల్సి వస్తుందని ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎంపీ సానుకూలంగా స్పందించారని, నూతన భవన నిర్మాణానికి తాను సహకరిస్తానని తెలిపినట్లు చెప్పారు.పశువైద్య సిబ్బంది శ్రీనివాస్ ఉన్నారు.



ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డితో మాట్లా డుతున్న పశువైద్యుడు చంద్రశేఖర్‌రెడ్డి

# ప్రభుత్వ పథకాలు పేదలకు అందేలా సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త: ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందే దిశగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ తెలిపారు. బుధవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని మెప్మా సిబ్బంది, ఆశ వర్కర్లు, రిసోర్స్ పర్సన్, అంగన్వాడి టీచర్లకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ ఎ న్యుమరేటర్లకు సర్వేలో చేపట్టాల్సిన విధి విధానాలపై మార్గదర్శకాలను సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. సర్వే చేపట్టే క్రమంలో జ్ఞానము, నైపుణ్యంతో పాటు తమ ప్రవర్తన వైఖరి సున్నితంగా ఉండవలసిన అవసరం ఉందని ఆయన ఆయన తెలిపారు. ప్రజల జీవితాలకు సంబంధించిన విషయం కాబట్టి ప్రొఫార్మాను క్షుణ్ణంగా చదివి ఎలాంటి తప్పులు లేకుండా వివరాలను పొందుపరచాలని ఆయన సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని క్రోడీకరించాలని ఆయన తెలిపారు. తొందరపాటుతో కాకుండా అప్రమత్తంగా వుంటూ ఓపిగ్గా, మన బాధ్యతగా విధులను నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, మెప్మా పీడీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 1 నుంచి చిన్న జీయర్ స్వామి తిరునక్షత్ర మహోత్సవం : అహోబిల స్వామి

శంషాబాద్, అక్టోబర్ 30, ప్రభాతవార్త: పరమహంస పరివ్రాజకులు త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి తిరునక్షత్ర మహోత్సవం సెప్టెంబర్ ఒకటవ తేదీ నంచి 5వ తేదీ వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్లు అహోబిల జీయర్‌స్వామి తెలిపారు. వికాస తరంగణి వ్యవస్థాపకులు ఎర్నేని రామారావు జీవ కార్యదర్శి పురుషోత్తమరావు సమత మూర్తి విగ్రహ్యావహార కమిటీ అధ్యక్షుడు రమేష్‌గుప్తాలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అహోబిల స్వామి మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటవ తేదీన తిరునక్షత్ర మహోత్సవం ప్రారంభమవుతుందని సాయంత్రం జీయర్ పురస్కార సభ ఉంటుందని తెలిపారు. మరుసటి రోజు తీర్థ గోష్టి కీర్తన కేశవం. చిన్నారుల చే నృత్య నివేదన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. మూడవ తేదీ ఉదయం తీర్థగోష్టి. మన ప్రాచీన నవీన విద్యార్థుచే వేదసభ ఉంటుందని అన్నారు. నాలుగవ తేదీ మంగళ శాసనములు అనంతరం సహస్ర కలశాభిషేకం మహోత్సవానికి అంకురార్పణ చేయడం జరుగుతుందని వివరించారు. ఐదవ తేదీ శ్రీరామచంద్రస్వామికి సహస్ర కళాశాభిషేకం మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని అహోబిల జీయర్‌స్వామి తెలిపారు.ఈ మహోత్సవానికి భగవద్ బంధువులందరూ హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలను కలిసి ఆహాన పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు.



## ముదిరాజ్ సంఘం నూతన మండల అధ్యక్షులు, కార్యవర్గం నియామకం

**తలకొండపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** కులపెద్దల నిర్ణయం మేరకు వచ్చే నెల 5వ తేదీన ఉదయం 10.00 గంటలకు ముదిరాజ్ మండల కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుంది. కావున తలకొండపల్లి మండల ముదిరాజ్‌కుల బంధువులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు జిల్లా యాదగిరి మాజీ జెడ్పిటీసి పద్మ శానమోని పాండు ముదిరాజ్ సంఘం కల్వకుర్తి తాలూకా ప్రధాన కార్యదర్శి పద్మ అనిల్ ముదిరాజ్ మాజీ మండల అధ్యక్షుడు రొయ్యల యాదయ్య ముదిరాజ్ సంఘం మండల యువజన అధ్యక్షులు లుపుట్ట నాగరాజు గ్రామ అధ్యక్షుడు బొల్లా బాలయ్య శానామోని పాండు నూకం శేఖర్ బాషమోని పాండు నూకం శేఖర్ బాషమోని శ్రీరాములు నూకం శేఖర్ నూకం శ్రీరామ్ పద్మ విఠల్ ఉప్పనమోని యాదయ్య నూకం కృష్ణ ఉప్పనమోని గణేష్ బల్లా శ్రీను ఈసరి శ్రీకాంత్ కాటిక నరేష్ ఈసరి బాలకృష్ణ పుట్ట శ్రీరామ్ బాషమోని కిషోర్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### మృతుడి కుటుంబానికి పిఎం జేజేబివై పథకం అందజేత



**తలకొండపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** ఎస్‌బిఐ సిఎస్‌పి సెంటర్ వెల్జాల్‌లో గుంత శ్రీనివాస్ వెల్జాల్ గ్రామం యొక్క కస్టమర్ పిఎం జేజేబివై (ప్రధానమంత్రి జీవనా జ్యోతి బీమా యోజన) ఇన్సూరెన్సు తీసుకున్నాడు. కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు, కావున మృతుడి నామిని భార్య అనుగుంత చెన్నమ్మకు రెండు లక్షల రూపాయలు ఎస్‌బిఐ వెల్జాల్ బ్రాంచ్ మేనేజర్ వి జిమ్ జ్యోష్ చెక్కును అందజేశారు. బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు ఖాతా ఉన్న ప్రతి ఒక్క ఖాతాదారుడు సంవత్సరానికి 436 రూపాయలు ప్రధాన మంత్రి జీవనా జ్యోతి బీమా యోజన ఇన్సూరెన్సు తీసుకుంటు సాధారణంగా మరణిస్తే 200000 రూపాయలు, అలాగు సంవత్సరానికి 20 రూపాయలు పిఎంఎస్‌బివై ప్రధానమంత్రి సురక్షభీమా యోజన ఇన్సూరెన్స్ చేసుకోగా అక్సిడెంట్‌గా మరణిస్తే 200000 రెండులక్షలు అలాగే రూపే ఏటిఎం కార్డ్ ఉండి లాస్ట్ 45 డేస్‌లో లావాదేవీలు జరిపి ఉండి ఆక్సిడెంటల్‌గా మరణిస్తే వారికి 200000రెండు లక్షలు రూపాయలు టోటల్‌గా 600000 అరులక్షల రూపాయలు నామినీకి వర్తిస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్జాల్ బ్రాంచ్ మేనేజర్ జిమ్‌జోషి ఫీల్డ్ ఆఫీసర్ నాగరాజు మరియు అకౌంటెంట్ కిరణ్ కుమార్ సంతోష్ బ్యాంకుస్టాఫ్ మరియు వెల్జాల్ ఎటివైఏటిఐ ఎస్‌బిఐ సిఎస్‌పి సెంటర్ ప్రతినిధి తలోజు రాఘవేంద్ర చారి ఆదిత్య టెక్నాలజీ డిస్ట్రిక్ మేనేజర్ కె హరీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేటర్ల శిక్షణ కార్యక్రమం

**యాచారం అక్టోబరు30,ప్రభాతవార్త :** సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేటర్ల శిక్షణ కార్యక్రమాన్ని ఐకెపి కార్యాలయం ఎంపిడివో ఆఫీస్ దగ్గర అదేవిధంగా చౌదర్‌పల్లి గ్రామపంచాయతీ రైతువేదికలో ఎనుమారటర్‌లకి సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణి,మండల పరిషత్ అభివృద్ధి అధికారి నరేందర్ రెడ్డి,మండల రెవెన్యూ అధికారి అయ్యప్ప,నెల పంచాయతీ అధికారి శ్రీలత,ఎ.ఎస్‌ఓ కవిత,మండల ఎడ్యుకేషన్ అధికారి పాండురంగారెడ్డి,పంచాయతీ కార్యదర్శులు,పాల్గొన్నారు.

## మండల తహసిల్దార్‌గా వెంకటేష్ ప్రసాద్

### ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా



నూతన తహసిల్దార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది

**పెద్దేముల్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండల నూతన తహసిల్దార్‌గా వెంకటేష్ ప్రసాద్ బుదవారం భాధ్యతలు స్వీకరించారు. భాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్‌కు ఆర్ఐ సైమన్‌తో పాటు రెవిన్యు సిబ్బంది బసంత్‌రెడ్డి, హరీష్, శ్రీనివాస్, రమేష్, భాగ్యలక్ష్మి, ముస్తఫా తదితరులు ఘనంగా సన్మానించారు. ఆయన ఇంతకుముందు దుద్యాల్ మండల తహసిల్దార్‌గా పనిచేస్తు బదిలీపై పెద్దేముల్‌కు వచ్చారు. ఈ సందర్భంగా వెంకటేష్ ప్రసాద్ మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషిచేస్తానని అన్నారు. మండల అభివృద్ధికి ప్రతిఒక్కరు సహకరించి అందులో బాగస్వాములు కావాలని అన్నారు.

## కులగణన అంశంపై ట్రైనింగ్ కార్యక్రమం



**తలకొండపల్లి,అక్టోబర్ 30, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండలం నందు జెడ్పిహెచ్ఎస్ తలకొండపల్లి నందు 2 సెంటర్లు మరియు రైతు వేదిక వద్ద ఒక సెంటర్ మొత్తం 3 సెంటర్లలో కులగణన అంశంపై ట్రైనింగ్ కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఇందులో శ్రీ ముత్యాలు మండల ప్రత్యేక అధికారి శ్రీ శ్రీకాంత్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగార్జున తహసీల్దార్ రఘు మండల పంచాయతీ అధికారి శ్రావణ్ మంజుల ఆర్ఐలు 120 మంది ఎన్యూమనేటర్లు 10 మంది సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

### మీ సంబరాలను దేదీప్యమానం చేయండి

దీపాల పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో అమేజాన్ ఫ్రెష్ నవంబర్ 1 నుంచి 7 వరకు ఫెస్టివ్ సూపర్ వేల్యూ డేస్‌ని అందించడానికి ఉత్సాహంగా ఉంది. మీరు ఆధాలు మరియు సంతోషాలను సంబరం చేయడంలో సహాయపడటానికి గొప్ప డీల్స్ అందిస్తుంది. మీను పెద్ద విందు అందిసున్నా లేదా సంప్రదాయబద్ధమైన మిఠాయిలు తయారు చేస్తున్నా తజా పండ్లు కూరగాయలు స్నాక్స్ పానియాలు మిఠాయిలు నిత్యావసరాలు సహా విస్తతృ శ్రేణి ఉత్పత్తులపై 45 శాతం వరకు తగ్గింపును అనందించండి ఈ దీపావళికి మీరు ప్రాధ్యాతనిచ్చిన సమాయానికి సౌకర్యవంతమైన ఇంట ముంగిట డెలివరీలతో ఆశీర్వాద్ జికాజీ పార్లే దావత్ టాటా సంపన్ డెట్లో వంటి నమ్మకమైన బ్రాండ్స్ కోసం అమేజాన్ ఫ్రెష్ షాపింగ్ చేసి సులభంగా మీ సంబరాలు చేయండి.



## తెలంగాణ ఫుడ్ కమిషన్ సమావేశం

**తలకొండపల్లి, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని అమీర్‌పేట్ స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్ 11 ఫ్లోర్‌లో తెలంగాణ ఫుడ్ కమిషన్ సమావేశం ఏర్పాటు చేసింది. ఇందులో 33 జిల్లాల జిల్లాల జిల్లా పిర్యాదుల పరిష్కారం అధికారులు (డిజిఆర్‌వో) హాజరయ్యారు. ఈ సమావేశానికి తెలంగాణ రా ష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీగోలి శ్రీనివాస్‌రెడ్డి మరియు ఇతర కమిషన్ సభ్యులు వి ఆనంద్ కె గోవర్ధన్ రెడ్డి భారతి ఆర్ శారద బి జ్యోతి మరియు సభ్యులు కార్యదర్శి నరేందర్ రావు తోపాటు నోడల్ అధికారులు పౌరసరఫరాల శాఖ విద్యాశాఖ ఎంహెచ్ అండ్ ఎఫ్‌డబ్ల్యూ డిపార్ట్‌మెంట్‌లు హాజరయ్యారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన న్యాయమైన ధరలు దుకాణాల పర్యవేక్షణ ఫోన్ నంబ ర్లతో కూడిన బోర్డుల ప్రదర్శన ఫిర్యాదు బాక్సులను ఉంచడం హెచ్‌బి స్థాయి లో పర్యవేక్షిణపై దృషి సారించాలని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

## క్యాట్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 30) :** దేశవ్యాప్తంగా జరిగిన క్యాట్ నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ ఒలింపియాడ్ పరీక్షల్లో పట్టణంలోని శ్రీ చైతన్య విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. టెస్టుల్లో భాగంగా మొదటి లెవల్ పరీక్షల్లో 329 మంది విద్యార్థులు పాల్గొనగా 108 మంది విజేతలుగా నిలిచి 2వ లెవల్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ సాంకేతిక విద్యకు అనుగుణంగా క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంలో శ్రీ చైతన్య సంస్థలు ముందుంటాయన్నారు. ఇలాంటి పోటీ పరీక్షలు విద్యార్థుల మేథో వికాసానికి తోడ్పతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య, ఏజీఎం భాస్కర్ రెడ్డి, డీన్ వీరకృష్ణ, ఇంచార్జి సైదులు, ఒలంపియాడ్ ఇంచార్జి సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయడండి

### మండల ఎమార్పీఎస్ అధ్యక్షులు కొండిగారి మహేందర్ మాదిగ

**మొయినాబాద్, అక్టోబర్ 30, ప్రభాతవార్త :** దేశంలో ఏ కుల సంఘాలకు లేని గౌరవం, సమాజంలో ప్రతి మనిషి సమస్యను తమ సమస్యగా భావించి ఎన్నో ఉద్యమ పోరాటాలు నడిపి ఎంతో మందికి ఆదర్శంగా నిలివడమే కాకుండా, ఏ కులానికి ఆ కులం సంఘటితం చేసింది ఒక ఎమార్పీఎస్ మాత్రమే అని మరో సారి మాదిగల దర్మయుద్ధ మహసభకు ఎం.ఆర్.పి.ఎస్, ఎం.ఎస్.పి మాదిగ ఉపకూలాలుగా ఉన్న 59 కులాలు లక్షాలదిగా నవంబర్ 6న చలో తుక్కుగూడ ఎమార్పీఎస్ వ్యవస్థాపకులు, పీడుతుల బలం, బలగం, మహనీయుల ఆశాజ్యోతి మందక్రిష్ణ మాదిగ పిలుపు మేరు లక్షలాదిగా తరలి రావాలని మొయినాబాద్ మండల ఎమార్పీఎస్ అధ్యక్షులు కొండిగారి మహేందర్ మాదిగ అన్నారు, ఎంతో మంది అనగారిన వర్గాలకు ఒక జ్యోతిగా నిలిచి, ప్రతి ఒక్కరు వారి యొక్క రాజ్యాంగ హక్కుల కై పోరా డి సాధించుకునే పోరాట పటిమను మాదిగలకు మాదిగ ఉపకులాలకు నేర్పిన మందక్రిష్ణ మాదిగ నవంబర్ 6న దర్మయుద్ధానికి పిలుపునిచ్చా రన్నారు, ఒక్క చిన్న గ్రామంలో ఉద్భవించిన ఎమార్పీఎస్ దేశంలో ఉన్న మాదిగలను మాదిగ ఉపకులాలను క్రిష్ణ మాదిగ ఉద్యమం ఏకమం చేసిందని, అన్నారు, భారత రాజ్యాంగా నిర్మాత బాబాసాహేబ్ అంబేద్కర్ ఎన్నో ఆటుపోట్లు ఎదురుకోని ఈ దేశంలో ఉన్న ఎంతో మంది మహ,మహ గా పిలుచుకొనే మేదావులతో విబేధించి, బారత రాజ్యాంగాన్ని రచించి, బడుగులకు రిజర్వేషన్ ఫలాలను సాధించి ఇచ్చారని, కాని ఆ ఫలాలను కొంత మందికి మాత్రమే పరిమితమౌతున్నాయని, అంబ్కేర్ రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికి దక్కాలని పోరాడుతున్న మందక్రిష్ణ మాదిగ పిలుపు మేరకు లక్షలాదిగా తుక్కుగూడ శ్రీ కాళశ్రీ పంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమార్పీఎస్, అనబంధ సంఘాల భారిఈ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, వికారాబాద్, రంగారెడ్డి, మేడ్చేల్, కు చెందిన మాదిగ, ఉపకులాలు, సమాజంలో ఉన్న మేదావులు, వర్గీకరణను స్వాగతం పలికే అన్ని కులాలు, తరలి రావాలని మహేందర్ పిలుపునిచ్చారు, మాదిగలు భారి సంఖ్యలో పాల్గోని మాదిగల దర్మయుద్ధ మహాసభను విజయవంత చేయాలని కొండిగారి మహేందర్ పిలుపునిచ్చారు,

### రాష్ట్ర స్థాయిలో పోటీల్లో రాణించిన కొడంగల్ విద్యార్థి

**కొడంగల్,అక్టోబర్ 30ప్రభాతవార్త** రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో కొడంగల్ పట్టణానికి చెందిన విద్యార్ధి వీరేశం రాణించారు.రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీ ల్లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొడంగల్ నుంచి వీరేశం అనే విద్యార్థి పిడి అజీజ్‌తో కలిసి కరీంనగర్‌లో జరిగిన పోటీల్లో రన్నర్‌గా ఫైనల్ మ్యాచ్‌లో నిలువడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీ తెలిపారు. రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో రన్నర్‌గా నిలిచిన విద్యార్థి వీరేశం ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,ఉపాధ్యాయ బృందం అభినందించారు.



వీరేశంను అభినందిస్తున్న ఉపాధ్యాయుడు

## విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ర్యాలీ

**ఘట్‌కేసర్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్‌లోని కేంద్రప్రభుత్వ రంగ సంస్థ పవర్‌గ్రిడ్ అధికారులు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు (విఏడబ్ల్యు) నిర్వహిస్తున్నారు. బుధవారం ఘట్‌కేసర్ ఓఆర్ఆర్ చౌరస్తా నుంచి ఘట్‌కేసర్ బస్‌టెర్మినల్ వరకు అధికారులు వాకథాన్ నిర్వహించారు. అవినీతి నిర్మూలన, ల ంఛగొండితనంపై ప్లకార్డులు ప్రదర్శిస్తూ అవగా హన ర్యాలీ జరిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరికి ల ంఛాలు ఇవ్వకూ దదని అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పేర్కొన్నారు. అనంతరం పవర్‌గ్రిడ్ కార్యాలయంలో ఉద్యోగుల భార్యలకు అవినీతి నివారణపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పిజిసిఎల్ జనరల్ మేనేజర్ డి.లూసిస్, డిజిఎం ఎం. చంద్రశేఖర్‌రెడ్డి, చీఫ్ మేనేజర్ డి.కిషోర్, సిహెచ్.సంపత్ పాల్గొన్నారు.

## నేటి సదర్ ఉత్సవానికి ఏర్పాట్లు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో గురువారం నిర్వహించనున్న సదర్ ఉత్స వానికి ఏర్పాట్లు చేస్తున్నారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో వాసవీటవర్స్ వద్ద దీపావళీ సందర్భంగా సదర్ వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా పట్టణంలోని హనుమాన్‌నగర్ నుంచి దున్నలను అలంకరించి బ్యాండ్‌మేళాలతో మున్సిపల్ కారా ్యలయం, ఎదులాబాద్‌రోడ్డు మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు ఊరేగింపు నిర్వహిస్తామని తెలిపారు. ఈసందర్భంగా హనుమాన్‌నగర్‌లో బైర సుధాకర్ దున్న పోతలతో విన్యాసాలు చేయించి సదర్ వేడుకలకు సిద్దం చేయిస్తున్నారు.

### అనుమతి లేకుండా బాణాసంచా విక్రయాలు

### టపాసుల స్వాధీనం..కేసు నమోదు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** అనుమతి లేకుండా నిల్వ చేసి విక్రయిస్తున్న బాణాసంచాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పి.పరశురాం తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అంకుశాపూర్‌కు చెందిన మహ్మద్ అర్షద్ అనుమతి లేకుండా టపాసులను నిల్వ చేసి అమ్ము తున్నాడని సమాచారం రావడంతో ఘట్‌కేసర్ పోలీసులు వెళ్లి సోదాలు జరిపారు. ఏలాంటి అనుమతి లేకుండా, జాగ్రత్తలు పాటించకుండా బాణాసంచా డంప్ చేసినట్లు గుర్తించారు. ఈమేరకు బాణాసంచాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న కమీషనర్ వెంకన్న

## షాద్‌నగర్‌లో ఎన్యూమరేటర్ల శిక్షణ కార్యక్రమం

**షాద్‌నగర్‌రూరల్, అక్టోంబర్ 30, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా బుధవారం షాద్‌నగర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఎన్యుమరేటర్ల శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమీషనర్ హాజరై పరిశీలించి ఎన్యుమరేటర్లకు దిశానిర్దేశం చేశారు. సర్వేలో నిర్వహించాల్సిన బాధ్యతలను వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంఏఈ రాయుడు, ఏఈ సాయి కిరణ్, టీపీబీఓ దినేష్, శానిటరీ ఇన్స్‌స్పెక్టర్ మొహిన్‌బాబా, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాలర్ కౌంటి వెంచర్‌లో పార్కు స్థలాలను కాపాడండి

### కమిషనర్‌కు విన్నవించిన కౌన్సిలర్ చెన్నం అశోక్



**శంషాబాద్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని తొమ్మిది వార్డులో ఉన్న కౌంటి వెంచర్‌లో విలువైన పార్కు స్థలాలు అన్యాక్రాంతం కాకుండా మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక కౌన్సిలర్ చెన్నం అశోక్ డాలర్ కౌంటి ప్లాట్ల ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాసరయ్య జనరల్ సెక్రెటరీ వేణుబాబు బుధవారం మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు. గతంలో తొండుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోఉన్న డాలర్ కౌంటి వెంచర్ ప్రస్తుతం పురపాలక సంఘం పరిధిలోని తొమ్మిదవ వార్డు పరిధిలోని విలువైన పార్కు స్థలాలు దేవాలయ స్థలాలను కొందరు అక్రమించడానికి కుట్రలు పన్నుతున్నారని అత్యంత విలువైన ఈ స్థలాలను ప్రభుత్వ కాపాడుకోవాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. డాలర్ కౌంటిలో కనీస సౌకర్యాలు కల్పించాలని సుమన్‌రావును కోరారు. మంచినీటి సౌకర్యం తోపాటు వీధిదీపాలు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని వారు ఆయనను కోరారు.

### దీపావళి కానుకగా పంచాయతీ కార్మికులు దుస్తుల పంపిణీ



**శంషాబాద్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** రామంజాపూర్ గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు దీపావళి కానుకగా పుంజాల మహేష్ కుమార్ కొత్తబట్టలు ఇప్పియడమైనది. మాజీ సర్పంచ్ వార్డుసభ్యులను పంచాయతీ సెక్రెటరీని సన్మానించడం జరిగింది. ఈ కార్యమ్రంలో గ్రామపెద్దలు యువకులు శ్రీనివాస్‌రెడ్డి ఈశ్వరయ్య చారి రాజేందర్‌రెడ్డి కృష్ణగౌడ్ బిక్షపతి రవి కృష్ణచారి శ్రీకాంత్ మల్లేష్ శ్రీశైలం ధర్మేందర్ సాయి కుమార్ అప్సర్ గ్రామ యువకులు పాల్గొన్నారు.

### ఆనందోత్సవాలతో సదర్ వేడుకలు జరుపుకుందాం

### పసుల నరసింహయాదవ్



**కేశంపేట,అక్టోబర్ 30, ప్రభాతవార్త:** నవంబర్ 10వ తేదీన షాద్‌నగర్‌లో నిర్వహిస్తున్న సదర్‌పండుగ ఉత్సవాలను ఆనందోత్సవాలతో జరుపుకుందామని జెజెపి రంగారెడ్డిజిల్లా ఓబిసి ఉపాధ్యక్షుడు పసుల నరసింహయాదవ్ అన్నారు. సదర్ ఉత్సవాల కమిటీ అధ్యక్షుడినిగా ఎన్నికైన షాద్‌నగర్ పట్టణానికి చెందిన నడికూడ యాదగిరి యాదవ్‌ను శాలువాతో సన్మానించి పూల బొకేలు అందించారు. ఈ సందర్భంగా నరసింహులు యాదవ్ మాట్లాడుతూ షాద్‌నగర్ పట్టణంలో నవంబర్ పదవ తేదీన నిర్వహిస్తున్న సదర్ ఉత్సవ వేడుకలను యాదవ సంఘం సోదరుల ఆధ్వర్యంలో ఎంతో భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి యాదవ సంఘం సభ్యులు భారీ ఎత్తున తరలిరావాలని ఆయన యాదవ సంఘం బంధువులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లింగం యాదవ్ రమేష్ యాదవ్ పాల్గొన్నారు.

## పకడ్బందీగా కులగణను చేపట్టాలి



మాట్లాడుతున్న ఎంపిడివో రవిచంద్రకుమార్‌రెడ్డి పాల్గొన్న ఎన్యూమరేటర్లు

**కేశంపేట,అక్టోబర్ 30, ప్రభాతవార్త:** కేశంపేట మండల పరిధిలోని అల్వాల గ్రామ రైతు వేదికలో బుధవారం సామాజిక ఆర్థిక రాజకీయ కులగణనపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో రవిచంద్రకుమా ర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ఎన్యూమరేటర్లకు సామాజిక విద్య రాజకీయ మరియు కులగణనల మీద శిక్షణ తరగతులన నిర్వహించామని 3 బ్యాచ్‌లుగా మొత్తం 135 మంది ఎన్యూమరేటర్లు 14 మంది సూపర్‌వైజర్లు హాజరయ్యారని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో మండల తహసీల్దార్ ఆజాం అలీ ఎంపివో క్రిష్టయ్య మండల స్టేటస్టికల్ అధికారి శ్రీమతి కిరణ్ మండల వ్యవసాయ అధికారి శిరీష పంచాయతీ రాజ్ ఏఈ నర్సింగరావు మిషన్ భగీరథ ఏఈ ప్రదీప్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు మరియు అన్నిగ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు అంగన్‌వాడీ టీచర్లు మరియు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న అధికారి హన్మంత్‌రావు

## కులగణనను సక్రమంగా జరుపాలి : హన్మంత్‌రావు

**దోమ. అక్టోబర్ 30 ప్రభాతవార్త** సామాజిక ఆర్థిక,విద్య,ఉపాది,రాజకీయ కులగణనను సక్రమంగా జరుపాలని దోమ మండల ప్రత్యేక అధికారి హన్మంత్ రావు అన్నారు. బుదవారం నాడు దోమ మండలపరిషత్ కార్యాలయములో మండలములోని అదికారులతో సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భముగఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు,షెడ్యూల్‌కులాలు,షెడ్యూల్‌తెగలు,ఇతర బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఇంటింటి సర్వే కార్యక్రమము జరుపుతున్నట్లు తెలిపారు.సర్వేద్వారా సేకరించిన సమాచారం ప్రభుత్వానికి నివేదిక అందిస్తే సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు అబివృద్ది చెందుతారని అన్నారు.ఈ సర్వే కార్యక్రమములో మండలంలోని ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొంటారని,ఆయా గ్రామాలకు ప్రజల దగ్గరకు సర్వేకు వెళ్ళే అదికారులు ప్రజలకు సర్వేకు సంబందించిన వివరాలు తెలియపరుచాలని అన్నారు.ప్రతి ఇంట్లో నివసించే 56 అంశాలకు సంబందించిన కుటింబికులు వివరాలు సేకరించాలని అన్నారు.మండలములోని అన్ని శాఖల ఉద్యోగులు సర్వేలో పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమములో ఎంపిడివో మహేశ్‌బాబు, ఎంపివో సోమలింగం,ఎంయివో వెంకట్,వ్యవసాయ అదికారి ప్రబాకర్ రావు,అన్నిశాఖల అదికారులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

**దోమ. అక్టోబర్ 30 ప్రభాతవార్త** శివారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఈడిగి వెంకటయ్యకు అనారోగ్యంతో బాదపడుతున్నాడు. ఈ విషయంపై పరిగి ఎమ్ఎల్ఎ డాక్టర్ టి.రామ్మో హన్‌రెడ్డి మంజూరు చేయించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేయడం జరిగింది. ఈ చెక్కును పరిగి యువజన నాయకులు నవాజ్, దోమ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి చేతుల మీదుగా చెక్కును పంపిణీ చేశారు.



చెక్కును అందిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

## గ్యాస్ సబ్సిడీ పత్రాల పంపిణీ



గ్యాస్ సబ్సిడి పత్రాలను అందజేస్తున్న అశోక్ కుమార్,తదితరులు

**చౌడపూర్ అక్టోబరు30,ప్రభాతవార్త :** చౌడాపూర్ మండల పరిధిలోని కిష్టంపల్లి గ్రామంలో లబ్దిదారులకు రూ.500కే గ్యాస్ సిలిండర్ సబ్సిడి పత్రాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల అమలుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని,అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి గ్యాస్ సబ్సిడి అందజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, సీనియర్ నాయకులు రామ్మోహన్ శర్మ,మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి,గ్రామపంచాయతీ కార్యదర్శి కళ్యాణి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం ,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్,కిషన్ నాయక్,కృష్ణజి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

### బాణాసంచా దుకాణ యజమానులు నిబంధనలు పాటించాలి

**పరిగి అక్టోబరు 30,ప్రభాతవార్త :** బాణాసంచా దుకాణ నిర్వాహకులు నిబంధనలు పాటించాలని పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం ఎస్ఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ...బాణసంచా నిర్వాహకులు ప్రతి దుకాణం వద్ద ఇసుక,నీరు,అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని దుకాణాల మధ్య దూరాన్ని అనుమతుల ప్రకారం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అగ్నిమాపక శాఖ నుంచి అనుమతులు తీసుకోవాలని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.పండుగ పేరుతో పేకాట, జూదం ఆడితే అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. టపాసుల సేల్చే సమయంలో పెద్దలు ,పిల్లలు పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## కుటుంబ సర్వేలో పొరపాట్లకు తవివ్వద్దు



శిక్షణలో సిబ్బందితో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి వెంక్యానాయక్

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 30,(ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో చేపట్టబోయే సామాజిక రాజిక ఉపాది కుటుంబ సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వద్దని మండల ప్రత్యేక అధికారి వెంక్యా నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పా ఠశాలలో పంచాయితీ కార్యదర్శులు, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, రెవెన్యూ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బందితో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కుటుంబాలన సర్వేపై సంబందిత సిబ్బందికి శిక్షణ ఇస్తున్నట్లు ఆయన పెర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తమకు ఇచ్చిన లక్షాలను చేదించాలని ఆయన సిబ్బందికి సూచించారు. సర్వే చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకుని సమగ్రంగా పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్, తహసీల్దారు జగదీశ్వర్, ఏపిఎం నర్సింహా, ఎంపిఓ హన్మంత్‌రెడ్డి, ఎఎస్ఓ పవన్ తదితరులు పాల్గొన్నారు.

### ముగిసిన ఐకే ఎంసి సదస్సు

సైన్స్ పార్క్ ఇంక్యుబేటర్ అయిన ఐకేపి నాలెడ్జ్ పార్కు (ఐకేపి) తన 18వ వార్షిక ఫ్లాగ్‌షిప్ ఈవెంట్ ఇంటర్నేషనల్ నాలెడ్జ్ మిలీనియం కాన్ఫరెన్స్ (ఐకేఎంసి) ఏకేపీఎట్‌దరేట్ ఆఫ్25 ఎన్ ఎపిక్ రాప్సోడి అండ్ ది నెక్స్ సింఫనీ అనే థీమ్‌తో హైదరాబాద్‌లో మూడు రోజులపాటు నిర్వహించిన సదస్సు సోమవారం ముగిసింది.

### పండగ షాపింగ్ యొక్క అంతిమ రోజులు

అమేజాన్ గ్రేట్ ఇండియా ఫెస్టివల్ ముగుస్తున్న నేపథ్యంలో శ్రేణులలో ఉత్తేజభరితమైన చివరి నమిషం డీల్స్‌కొన్నింటిని మీను పొందడానికి ఇది సమయం అమేజాన్.ఇన్ శ్రేణులతో ఉత్తేజభరితమైన గొప్ప ఆఫర్లు పెద్ద ఆదాలు బ్లాక్ బస్టర్ వినోదం ఉత్పత్తి విడుదలలతో ఈ పండగ సీజన్‌ను సంబరం చేసుకోండి.

## దీపావళి పండుగ అందరి జీవితాల్లో నూతన ఉత్తేజాన్ని నింపాలి : మేడ్చల్ కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 30, ప్రభాతవార్త**

దీపావళి పండుగ అందరి జీవితాల్లో నూతన ఉత్తేజాన్ని, వెలుగును నింపాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. దీపావళి పండుగ సందర్భంగ జిల్లా ప్రజలకు కలెక్టర్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు. దీపావళి పండుగను అజ్ఞానపు చీకట్లను తొలగించి విజ్ఞానాన్ని వెలిగించాలని అందరి జీవితాల్లో వెలుగునింపాలని కలెక్టర్ గౌతమ్ అన్నారు. ప్రతి ఒక్కరు అప్రమత్తంగ ఉండి టపాసులను కాల్చుకోవాలని ఎలాంటి ప్రమాదాలు జరగకుండ పండుగను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు.

## నేడే దీపావళీ..కొనుగోళ్లతో మార్కెట్ కిటకిట

**ఘట్‌కేసర్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో దీపావళీ కొనుగోళ్లతో మార్కెట్ రద్దీగా మారింది. గురువారం దీపావళీ సందర్భంగా ప్రజలు పండుగకు అవసరమైన అన్ని రకాల సామాగ్రిని కొనుగోలు చేస్తున్నారు. పట్టణంలో రహదారిపై పెద్ద సంఖ్యలో దుకాణాలు వెలిశాయి. పూజాసామాగ్రీ, బంతి, చామంతిపూలు, గుమ్మడికాయలు, కొబ్బరికాయలు, బాణాసంచా, పండ్లు, బొమ్మలు, అరటికొమ్మలు, మామిడిఆకులు, మిఠాయి, వివిధ రకాల ప్రమిదల విక్రయాలు జోరుగా జరుగుతున్నాయి. పండుగ కొనుగోళ్లతో పట్టణమంతా కిటకిట లాడుతుంది. గురువారం దీపావళీ సందర్భంగా ఇళ్లు, దుకాణాలకు, భవనాలకు రంగు వేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రజలు ఇళ్లలో శ్రీసత్యనారాయణస్వామివ్రతాలు, లక్ష్మీదేవిపూజలు, కేదారగౌరీ నోములలు, బొమ్మలకొలువులను భక్తి, శ్రద్ధలతో నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. వ్యాపారులు దుకాణాల్లో లక్ష్మి పూజలు చేస్తున్నారు. అమావాస్య రెండు రోజులు ఉండటంతో పలు చోట్ల శుక్రవారం కూడా దీపావళీ జరుపుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

## క్యుబాపై అమెరికా అంక్షలతో సీఐటీయు నిరసన

**ఘట్‌కేసర్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** క్యుబాపై అమెరికా ప్రజాస్వామ్యవాద దౌర్జనం నశించాలని సీఐటీయు మండల కార్యదర్శి ఎన్.సబిత పేర్కొన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో ట్రాన్స్‌ఫోర్ట్ యూనియన్ నిరసన సందర్భంగా దేశవ్యాప్తంగా క్యుబా సంఘీభావ ప్రదర్శనలో భాగంగా సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా క్యుబా ప్రజలకు సంఘీభావంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. సబిత మాట్లాడుతూ క్యుబాపై అమెరికా విధించిన వాణిజ్య, ఆర్థిక దగ్బంధనమే ప్రధాన లక్ష్యం ఆకలితో క్యుబా జనాభా మరణిస్తే ప్రజలు వారి అధికారులకు వ్యతిరేకంగా తిరగబడతారని అమెరికా దుష్ట పన్నాంగం నెరవేరలేదని ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ట్రాన్స్‌ఫోర్ట్ యూనియన్ నాయకులు శ్రీనివాస్, వెంకటేశ్, చంద్రమోహన్, ఏసుబాబు, శ్రీను, స్వామి, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## విలీన గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా: చైర్‌పర్సన్

**ఘట్‌కేసర్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘణాపూర్‌లోని పలు వీధుల్లో ఆమె పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కార్మికులు చేస్తున్న పారిశుధ్య పనులను ఆమె పరిశీలించి హాజరు పట్టికను చూశారు. కార్మికులు విధులకు సకాలంలో హాజరై పరిశుభ్రత పనులు సక్రమంగా నిర్వహించాలని ఆమె సూచించారు. పట్టణం పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, ఇళ్ల పరిసరాల్లో వేసిన చెత్తను తొలగించాలని సూచించారు. మాజీ ఉపసర్పంచులు వేముల పరమేశ్‌గౌడ్, బోనకూర్తి అర్జున్, సిబ్బంది ముత్తయ్య, పరశురాం, ఎల్లయ్య, వివేక్, శారద తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఫీజురియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి

### ఎస్‌ఎఫ్‌ఐ భారీ నిరసన ప్రదర్శన

**ఘట్‌కేసర్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.8,300 కోట్ల విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ మేడ్చల్ జిల్లా ప్రధానకార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఘట్‌కేసర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి బస్‌టెర్మినల్ వరకు ఎస్‌ఎఫ్‌ఐ ఆద్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన జరిపారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు చింతల అనిల్ ఆధ్వర్యంలో రియ ంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని విద్యార్థులతో కలిసి ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. సంతోష్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్, ఫీజురియంబర్స్‌మెంట్ గత ఆరు సంవత్సరాలుగా మంజూరు చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి సర్కార్ అధికారంలోకి రాగానే పెండింగ్ రియంబర్స్‌మెంట్ విడుదల చేసి విద్యార్థుల కష్టాలు తీర్చుతామని హామీ ఇచ్చి మోసం చేశారని దుయ్యబట్టారు. విద్యార్థుల ధృవపత్రాల కోసం ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు డబ్బులు ఫీజు బకాయి తీసుకొని ఇస్తున్నారని ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు తమ ధృవపత్రాలు పొందలేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు శ్యామ్, మనీష్, భాను, గోపి, రాహుల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవకు ఎన్‌ఎస్‌ఎస్ సేవలు దోహదం

**ఘట్‌కేసర్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** ఎన్‌ఎస్‌ఎస్ కార్యకలాపాలు వృత్తిపరమైన, వ్యక్తిగత జీవితంలో దోహదపడుతాయని ఏయూ ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త డాక్టర్ చెన్నకేశ్ మల్లేశ అన్నారు. వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో నీలిమ వైద్య కళాశాల ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఒరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. నిమ్స్ డీన్ డాక్టర్ లక్ష్మీప్రసన్న, మెడికల్ కళాశాల ఇంచార్జ్ సంధ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రాజేం ద్రర్‌కుమార్, పురుషోమ్‌లు పాల్గొన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త మల్లేశ మాట్లాడుతూ సమాజ సేవ ద్వారా సర్వతోముఖ వ్యక్తిత్వ వికాసం జరుగుతుందన్నారు. వర్సిటీ మేనేజ్‌మెంట్ విద్యార్థులకు వృత్తిపరమైన, వ్యక్తిగతంగా అభివృద్ధి చెందడానికి అన్ని సౌకర్యాలు కల్పించి విద్యార్థులు తమ కెరీర్‌లో విజయం సాధించడానికి వనరులను ఉపయోగించాలని తెలియజేశారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ రాహుల్‌రాజ్

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబరు 30 ప్రభాతవార్త:** దీపావళి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ రాహుల్‌రాజ్ శుభాకాంక్షలు తెలిపారు. బుధ వారం కలెక్టర్ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. దీపావళి పండుగను సురక్షితంగా జరుపుకోవాలంటూ ప్రజలకు పలు సూచనలు చేశారు. బాణాసంచాలు కాల్చే సమయంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా చిన్నారులు పెద్దల సమక్షంలో బాణాసంచాలు కాల్చే విధంగా చూడాలని సూచించారు. బాణసంచా విక్రయదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు రెవెన్యూ, అగ్నిమాపక, పోలీస్, పురపాలక, పంచాయితీ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. బాణసంచా దుకాణాల వద్ద రక్షణ చర్యలు పాటించాలని, ఎక్కడ పడితే అక్కడ బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగ్‌లో తగిన జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని, వాహనదారులు బాణసంచా దుకాణాలకు దూరంగా పార్కింగ్ చేయాలని సూచించారు.

## జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

### ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి

**మెదక్ మున్సిపాలిటీ, అక్టోబరు 30 ప్రభాతవార్త:** మెదక్ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నవంబర్ 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలు, నిరస నలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. అలాగే ప్రజా ధనానికి నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని హెచ్చరించారు.

# భూగర్భ జలాల సంరక్షణపై దృష్టి సారించాలి

### జిల్లా భూగర్భ జల శాఖ అధికారి రవిశంకర్


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా భూగర్భ జల శాఖ అధికారి రవిశంకర్

**వికారాబాద్,అక్టోబర్ 30, ప్రభాతవార్త:** భవిష్యత్ తరాల కోసం భూగర్భ జలాల సంరక్షణ పై దృష్టి సారించాలని జిల్లా భూగర్భ జల శాఖ అధికారి రవిశంకర్ తెలిపారు. భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో బుధవారం కొత్తగడి పాఠశాలలో సీడ్ స్వచ్ఛంద సంస్థ నేషనల్ హైడ్రాలోజి ప్రాజెక్ట్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిజిడబ్ల్యూ రవిశంకర్ మాట్లాడుతూ, జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు లేనందున, వ్యవసాయ రంగం భూగర్భ జలాలపై ఆధారపడి ఉందని, ఈ పరిస్థితుల్లో భూగర్భ జలాలు పెంపొందించేందుకు రైతులు పొలాల్లో వర్షపు నీరు ు ఒడిసి పట్టడానికి, నీటి కుంటల నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లాలో ప్రధానంగా భూగర్భజలాల అదనపు వినియోగం మరియు వృధాను నియంత్రించడానికి, ఆరుతడి పంటలను ఎంచుకొని బిందు సేద్యం పద్ధతులను పాటించాలని తెలిపారు. బోర్ వెల్ పాయింట్ కోసం రైతులు కొబ్బరికాయ పద్ధతులు అనుసరించకూడదని, రైతులు భూగర్భ జల శాఖను సంప్రదిస్తే బోర్ వెల్ పాయింట్ కోసం శాస్త్రియంగా సర్వే చేసి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి హాజరైన సీడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఎస్.నాగబ్రహ్మ చారి మాట్లాడుతూ, అవగాహన కార్యక్రమాలతో విద్యార్థుల ద్వారా వారి తల్లితండ్రులకు, ఇతర రైతులకు, మహిళలకు భూగర్భ సంరక్షణ పద్ధతులు, నీటి పొదుపు వివరాలను తెలియ చెప్పాలనేదే తమ సంస్థ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు ద్వారా విద్యార్థులను అలోచింప చేసి వారికీ బహుమతులు అతిథుల ద్వారా అందచేయడం జరిగింది. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న రైతులు, విద్యార్థులచే జల ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. భూగర్భజలాల ప్రాముఖ్యత, సవాళ్లు మరియు స్థిరమైన భూగర్భజల నిర్వహణ చర్యల గురించి విద్యార్థులకు మ్యాజిక్ షోద్వారా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా భూగర్భ జాలశాఖ హైడ్రో జియోలాజిస్ట్ వజీయు ద్దిన్, డాక్టర్ కె. భాగ్య, జియోఫిసిస్ట్ వ్యవసాయ విస్తరణ అధికారి సరిత, ప్రధానోపాధ్యాయులు వీరకాంతం, దత్తత్రేయ, కేశవపల్లి, వికారాబాద్ ఎఫ్పిఓ డైరెక్టర్ లు అంజయ్య, వాళ్య, సీడ్ స్వచ్ఛంద సిబ్బంది రవికుమా ర్, అమరేశ్వర చారి, మేజీషియన్ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.


శామీర్‌పేట మున్సిపల్ వార్డు ఆఫీస్‌లో సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న స్థానిక నాయకులు

## శామీర్‌పేటలో సమస్యల వెల్లువ

### మున్సిపల్ అధికారులు స్పందించాలి

**శామీర్‌పేట, అక్టోబరు 30, ప్రభాతవార్త**

శామీర్‌పేట గ్రామంలో సమస్యలు వెల్లువెత్తుతున్నాయి. శామీర్‌పేట గ్రామపంచాయతీ ఇటీవల తూంకుంట మున్సిపాల్టీలో విలీనం జరిగిన తరువాత సమస్యలకు నిలయంగ మారిందని అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి స్పందించటం లేదని వెంటనే అధికారులు స్పందించి పరిష్కరించాలని శామీర్‌పేట వార్డు కార్యాలయంలో అధికారులకు,సిబ్బందికి వినతిపత్రాన్ని అందజేశారు. శామీర్‌పేటలో ప్రధాన చౌరస్తాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఆరంజ్‌బౌల్ చౌరస్తా (దర్గ దగ్గర) బస్టాప్ వద్ద ప్రమాదాలను నివారించటానికి చర్యలు తీసుకోవాలని కోరారు. శామీర్‌పేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద, పోలీస్‌స్టేషన్ వద్ద, బ్యాంకుల వద్ద, వైఎస్ఆర్ చౌరస్తా వద్ద ప్రజలకు చెల్లింపు టాయిలెట్స్ నిర్మించాలని కోరారు. శామీర్‌పేట గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, గ్రామంలో అదే విధంగ ఆరంజ్‌బౌల్ చౌరస్తా నుంచి చెరువు కట్టమైసమ్మ ఆలయం వరకు వీధి దీపాలు మెయిన్‌రోడ్డుకు కూడ ఏర్పాటు చేయాలన్నారు. చెత్త కూడ సరిగ్గా తీయటం లేదని, ప్రతి రోజు చెత్తను ఇళ్ల నుంచి సేకరించటం లేదని రోజులు గడుస్తున్నట్లు ప్రతి రోజు చెత్తను సేకరించేలా తగు చర్యలు తీసుకోవాలని, గ్రామంలో పారిశుద్యం పనులు సక్రమంగ నిర్వహించేలా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. గ్రామంలో దోమల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని, దోమల వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, డెంగ్యూ బారిన పడకుండ మున్సిపల్ అధికారులు, సిబ్బంది స్పందించాలని వారు స్పష్టం చేశారు. గతంలోనూ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌కు, పంచాయతీకార్యదర్శికి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేసినా పరిష్కరించలేదని అన్నారు. శామీర్‌పేట గ్రామం తూంకుంట మున్సిపాల్టీలో విలీనం అయినందున ఇకనైనా తూంకుంట మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు స్పందించి శామీర్‌పేట గ్రామ సమస్యలు పరిష్కరించాలని స్థానిక నాయకులు పలువురు అధికారులకు వినతిపత్రంను అందజేసి కోరారు.

## పేదల ఆరోగ్యానికి భరోసా సిఎంఆర్‌ఎఫ్ : ఎమ్మెల్యే

**కొల్చారం, అక్టోబరు 30 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన జె. పోచయ్యకి సీఎంఆర్‌ఎఫ్ నుండి మంజూరైన రూ.26,500 చెక్కును, అదే గ్రామానికి చెందిన ఎస్. రామకృష్ణకు మంజూరైన రూ.12,000 చెక్కులను కరెంట్ రాజాగౌడ్‌కు ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి బుధవారం అందజేశారు. ఆర్ఎస్ శ్రేణులు కరెంట్ రాజాగౌడ్, నింగోల్ల చెన్నయ్య పాల్గొన్నారు.

## కులగణన, ఇంటింటి కుటుంబసర్వేపై అవగాహన

**ఘట్‌కేసర్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బుధవారం అధికారులు కులగణనపై సిబ్బందికి అవగాహన కల్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న కులగణన, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై వార్డు అధికారులు, బిల్‌కలెక్టర్లు, ఆశావర్కర్లకు శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ పావనియాదవ్, కమీషనర్ బి.చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ కులగణన కోసం నియమించిన అధికారులు ప్రతిఒక్కరూ ఇంటింటికి వెళ్లి పారదర్శకంగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలు కూడా అధికారులు అడిగిన కుటుంబ వివరాలను, ఆధార్‌కార్డులతో ఇచ్చి సహకరించేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో మేనేజర్ వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ కుతాడి రవీందర్, రిటర్డ్ మేనేజర్ మల్లారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ దివాలీ శుభ్ దివాళి కార్యక్రమం

**ఘట్‌కేసర్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** ప్రజలు పర్యావరణానికి హని కల్గించకుండా దీపావళీని జరుపుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనియాదవ్ కోరారు. ఘట్‌కేసర్ మున్సిపల్ వద్ద బుధవారం స్వచ్ఛతాహిసేవ 2024 కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛదివాళీ-శుబ్‌దివాళీ అనే నినాదంతో పర్యావరణ హితంపై అవగాహన కల్పించారు. పర్యావరణానికి హాని కలిగించే ఎక్కువ పొగ కల్గినటువంటి పేలుడు పదార్థాలను వాడకూడదని వాటి స్థానంలో మట్టి దీపం కంచులు వినియోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆమె సూచించారు. బాణాసంచా పొగ, శబ్దాలతో వాతావరణంలో కాలుష్యం పెరిగిపోతుందని టపాసులను నియం త్రణగా కాల్చి దీపావళీని ఆనందంగా జరుపుకోవాలన్నారు. ఈసందర్భంగా మహిళా సిబ్బందికి మట్టి ప్రమిదలను పంపిణీ చేశారు.

## పకడ్బందీగా కుటుంబ సర్వే చేపట్టాలి : ఎంపిడివో

**పెద్దశంకరంపేట, అక్టోబరు 30 ప్రభాతవార్త:** ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బంధీగా చేపట్టాలని ఎంపీడీవో రఫీక్‌ఉన్నీసా అన్నారు. బుధవారం పెద్ద శంకరంపేట మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బందికి సర్వేపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్ధేశిత లక్ష్యం ప్రకారం ఇంటింటికీ తిరిగి సర్వే పూర్తి చేయాలన్నారు. సిబ్బంది సెలవులు పెట్టకుండా నిర్ణీత గడువులోగా సర్వేను పూర్తి చేయాలని సూచించారు.తహశీల్దార్ గ్రేసీబాయి, ఎంపీవో విఠల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా సర్వేపై సమావేశం

**వెల్దుర్తి, అక్టోబరు 30 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో బుధవారం సమగ్ర ఇంటింటి సర్వేలో భాగంగా అంగన్‌వాడీ కార్య కర్తలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో తూప్రాన్ ఆర్డీవో జయచంద్రా రెడ్డి పాల్గొని పలు సూచనలు చేశారు. తహశీల్దార్ రాములు, ఆర్ఐ జయభారత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో నర్సాపూర్‌కు రెండోస్థానం

**నర్సాపూర్ అక్టోబరు 30, ప్రభాతవార్త:** ఈ నెల 29 న మంగళవారం పాపన్నపేటలో జరిగిన క్రీడా పోటీలో 68వ ఎస్‌జిఎఫ్ జిల్లాస్థాయి కబడ్డీ సబ్ జూనియర్ అండర్ 14 కేటగిరిలో నర్సాపూర్ మండలం రెండవ స్థానంలో నిలిచింది. ఈ మేరకు నర్సాపూర్ మండల పరిధిలోని గురుకుల పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ఈ కబడ్డీ పోటీల్లో పాల్గొన్నారు.

## అడ్వెంచర్ క్యాంపుకు ఏయూ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** ఎన్‌ఎస్‌ఎస్ జాతీయ అడ్వెంచర్ శిక్షణ శిభిరానికి తెలంగాణ రాష్ట్రం నుంచి 10 మంది విద్యార్థులను అధికారులు ఎంపిక చేశారు. ఘట్‌కేసర్ వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిదా ్యలయం నుంచి ఆరుగురు, గీతం యూనివర్సిటీ నుంచి నలుగురు విద్యార్థులు క్యాంపుకు ఎంపిక అయ్యారు. నవంబర్ 2న పది మంది సాహస క్యాంపులో పాల్గొనడానికి హిమాచల్‌ప్రదేశ్‌కు బయలు దేరనున్నారు. జి.చంద్రశేఖర్, జి.తరుణ్, వి.నాగతేజ, అబ్బిరెడ్డి సౌమ్య, వి.సుగాత్రి, పాక దివ్య, కంటిజెంట్ లీడర్‌గా ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ జె. రాజేంద్రకుమార్ వెళ్తున్నారు. ఈసందర్భంగా ఏయూలో బుధవారం ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ వి.విజయ్‌కుమార్, ఫార్మసీ డీన్ డాక్టర్ వసుధభక్షి, ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ చెన్నకేశ్ మల్లేశలు విద్యార్థులను అభినందించారు.

## గంధోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలి


విలేకరులతో మాట్లాడుతున్న మైనార్టీ నాయకులు

**కొడంగల్,అక్టోబర్ 30ప్రభాతవార్త** కొడంగల్ పట్టణంలో కొలువైన మహిబూబ్‌సుబాన్ దర్గా గంధోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలని మైనార్టీ నాయకులు ఎస్బీ.గుల్షన్ కోరారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు గ్యార్మీ షరీఫ్ ఉత్సవాల్లో భాగంగా నవంబర్ 1న ప్రత్యేక ప్రార్ధనల అనంతరం కొడంగల్ పట్టణంలోని జామే మసీదు నుంచి పోలీస్‌స్టేషన్ సమీపంలోని మహిబూబ్‌సుబానీ దర్గా వారకు గంధోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మైనార్టీ నాయకులు ఎస్బీ.గుల్షన్ తెలిపారు.దర్గాలో ప్రార్ధనల అనంతరం సాయంత్రం అన్నదానం కార క్రమం ఉంటుందన్నారు.అలాగే 2నే జామే సమీదులో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ముస్లీ ం సోదరులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్బంగా మైనార్టీ నాయకులు ఎండీ.సర్తాజ్ హుస్సేన్, గ్యార్మీ షరీఫ్ ప్రసిడెంట్ మిర్జా నిసార్ బేగ్,వైస్ ప్రసిడెంట్ షేక్ ఖలీద్,ఎండీ.ఆబీద్,అమేర్ హుస్సేన్,సుల్తాన్ నసీరుద్దిన్ సైఫాన్,సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయం, ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా 'కల్చర్స్ ఆఫ్ ఇంటెగ్రిటీ ఫర్ నేషన్స్ ప్రాస్‌పరిటీ' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పవర్‌గ్రిడ్ జనరల్ మేనేజర్ డి.లూసియన్, డిజిఎం చంద్రశేఖర్‌రెడ్డిల ఆధ్వర్యంలో అధికారులు వ్యాసరచన పోటీలు జరిపిన అనంతరం నిర్వహకులు విజేతలకు బహుమతులను అందజేశారు.

## పౌర హక్కులకు విఘాతం కలిగించకూడదు


అవగహన కార్యక్రమంలో మాట్లాడుతున్న తహశీల్దార్ జయరాం

**నవాబుపేట అక్టోబర్ 30, ప్రభాతవార్త:** పౌరులందరు సమానులేనని వారి హక్కులకు ఏలాంటి భంగం కలిగించకుండా కలిసిమెలిసి జీవించాలని తహల్దార్ జయరాం అన్నారు. బుధవారం మండల పరిధిలోని లింగంపల్లిలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ భారత పౌరునికీ స్వేఛగా చట్టానికీ లోబడి జీవించే హక్కు ఉన్నదని చెప్పారు. ఈ నేపథ్యంలో ఇతరుల హక్కులకు భంగం కలిగించే ఏ చర్యనైన నేరపూరితమైనదని ఆయన అన్నారు. ఏకత్వంలో భిన్నత్వంగా వారి వారి హక్కులను సద్వినియోగం చేసుకుని సామరస్యంగా జీవించాలని చెప్పారు. ఇతరులకు హాని కలిగించే విధంగా హక్కులను కాలరాస్తే శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నమవుతాయని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చట్టాలపై సరైన అవగాహన లేక ఇతరుల హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరించేందుకు కొందరు యత్నిస్తారని ఆలాంటి వాటిని ప్రోత్సహించకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనురాధ, ఆర్ఐ జ్యోతి, మాజీ సర్పంచ్ నర్సింలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# టపాసుల లైసెన్స్‌లు కొన్ని.. విక్రయ కేంద్రాలు ఎన్నో...


విక్రయ కేంద్రాల్లో అమ్మకాలకు సిద్ధంగా ఉన్న టపాసులు

**షాద్‌నగర్‌రూరల్, అక్టోంబర్ 30, (ప్రభాతవార్త) :** భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందేవి భారతీయ పండగలు.. వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళి. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి ఈ దీపావళి. నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు అత్యంత ఆనందోత్సవాల మధ్య దీపావళి పండగను జరుపుకుంటారని పురాణాలు చెబుతున్నాయి. అంతటి ప్రాధాన్యత కలిగిన ఈ పండగను ప్రతి ఏటా ప్రజలు టపాసులు కాల్చుతూ... ఇంట్లో దీపాలను వెలిగించి అంగరంగ వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది.

**ప్రతి ఏటా లైసెన్స్‌లు లేకుండా యదేచ్ఛగా కొనసాగుతున్న దందా**
**పట్టించుకోవాల్సిన అధికారులు అమ్యామ్యలకు అలవాటు**
**- అసలైన లైసెన్స్‌దారులకు గండి**
**- దుకాణాల నిర్వహణకు అనుమతులు తప్పనిసరి**
**- ప్రభుత్వ నిబంధనలు బేకతారు చేస్తున్న కొందరు వ్యాపారులు**

**అసలు కథ ప్రారంభించారు వ్యాపారస్తులు...**

అయితే ఈ పండుగ పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని టపాసులు కాల్చే సంస్కృతి రాను రాను అధికమై నేడు ఎందరికో వ్యాపార కూటమిగా మారింది. టపాసులు కాల్చే సమయంలో కొందరు తమ ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. దీంతో ప్రభుత్వాలు టపాసులు అమ్మలంటే తగిన జాగ్రత్తలు, లైసెన్స్‌లు తీసుకోవాలని నిబందనలు తీసుకురావడంతో చాలా మంది వ్యాపారస్థులు లైసెన్స్‌లు తీసుకొని ప్రభుత్వ నిబంధలు పాటిస్తూ తమ తమ వ్యాపారాలు కొనసాగిస్తుంటే మరికొందరు మాత్రం ఇదే అదునుగా తమ దుర్బుద్ధి చూపిస్తున్నారు. పేరుకు ఒక లైసెన్స్ తీసుకొని దానిపై రెండు మూడు దుకాణాలు నడిస్తుంటారు.

**ఇక్కడ లైసెన్స్‌లు కొన్నే....**

దీపావళికి టపాసులు అమ్మడానికి షాద్‌నగర్‌లో ఇప్పటి వరకు 14, 15 మందికి మాత్రమే ప్రభుత్వ అనుమతులతో లైసెన్స్‌లు ఉన్నాయి. అందులో ముగ్గురికి పూర్తిస్థాయి లైసెన్స్‌లు జారీ చేయగా 11, 12 మందికి మాత్రం తాత్కాలిక లైసెన్స్‌లు ఇచ్చారు. ప్రతి ఏటా కొంత మంది వ్యాపారస్తులు లైసెన్స్ ఒకటి తీసుకొని రెండు మూడు దుకాణాలను నడిపిస్తున్నారు. అక్రమంగా వ్యాపారాలు కొనసాగిస్తూ మూడు పూలు ఆరు కాయలు అన్న చందంగా తమ వ్యాపారాలు సాగుతున్నాయి. ఇలాంటి వారితో అసలైన వ్యాపారస్తులు ఇబ్బందులు పడుతున్నారు, అదేవిధంగా నష్టాలు చవిచూడాల్సి వస్తుంది.

**అమ్యామ్యలకు అలవాటు పడ్డా అధికారులు..**

టపాసులు అమ్మాలి అంటే ఎక్కడైన లైసెన్స్ ఉండాలి కానీ షాద్‌నగర్‌లో మాత్రం అలా కాదు లైసెన్స్ లేకున్నా టపాసులు అమ్మోచ్చు. సంబంధిత అధికారులకు అమ్యామ్యలు ఇస్తే సరి లైసెన్స్ ఉంటే ఒక రేటు లేకపోతే మరోరేటు అన్నట్లు అధికారులు వసూలు చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం. కొంత మంది కింది స్థాయి అధికారులు చేస్తున్న తీరుకు మొత్తం అధికార యంత్రానికి చెడ్డపేరు వస్తుందని పలువురు బాహటంగా చర్చించుకుంన్నారు. అదేవిధంగా టపాసులు విక్రయించాలంటే నిర్వహకులు తప్పసరిగా వాటిని పట్టణానికి దూరంగా బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే విక్రయించాల్సిందిగా ప్రభుత్వాలు నిబంధలు ఉన్నాయి. కానీ వీటిని కొందరు బేకతారు చేస్తూ ప్రతిఏటా దీపావళికి మూడు రోజుల పాటు ప్రజలు తిరిగే ప్రదేశాల్లో టెంట్లు, తడకల షెడ్లు వేసుకొని మరి విక్రయిస్తారు. ఇలాంటి వారిని అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ వీరి దగ్గర కాసులకు కక్కుర్తి పడటంతో చాలా మంది వ్యాపారులు తమ వ్యాపారాలను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఇలాంటి వ్యాపారస్తులు చేసే వ్యాపారాలతో జననావాసల మధ్య జరగరానిది ఎదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని పలువురు పర్యావరణ నిపుణులు ఆవేదన వ్యక్తం చేశారు.

**గ్రీన్ క్రాకర్స్ మాత్రమే**

ఈ టపాసుల అమ్మకాలలో బారీ శబ్ధాలు చేసేవి, పర్యావరణ కాలుష్యం వెదజల్లే టపాసులు అమ్మవద్దని గతంలోనే ప్రభుత్వాలు నిబంధనలు తీసుకొచ్చినా అక్రమ వ్యాపారాస్థులు మాత్రం లోలోపల అలాంటి టపాసులను సహితం విక్రయిస్తున్నారు. పర్యావరణ కాలుష్యం అవడం వల్ల ఎన్నో అనార్థలు సంబవిస్తున్నాయని కేవలం గ్రీన్ క్రాకర్స్ మాత్రమే అమ్మాలని ప్రభుత్వాలు నిక్కచిగా చెపుతున్నా వాటిని బేకతారు చేస్తున్నారు వ్యాపారులు. ఇదే అదునుగా కొందరు అధికారులు సహితం తమ చేతివాటంతో ఆ నిబంధన తుంగలో తొక్కుతున్నట్లు పలు వురు బహటంగానే విమర్శిస్తున్నారు. ఇకనైనా అక్రమంగా విక్రయాలు జరిపే ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పర్యావరణాన్ని కాపాడాలని వారు కోరుతున్నారు.

**లైసెన్స్‌లు లేకుండా షాపులు నడిపితే కఠిన చర్యలు.**

వ్యాపారస్తులు టపాసులు విక్రయించాలంటే ప్రభుత్వ అనుమతితో కూడిన లైసెన్స్‌లు తప్పని సరిగా తీసుకోవాలి. నిబంధనలను అతిక్రమించి ఇష్టానుసారంగా వ్యాపారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము. ముఖ్యంగా దుకాణాల వద్ద వాటర్ డ్రమ్ములు, ఇసుక బడెట్లు, ఫైర్ గ్యాస్ వంటివీ ఏర్పాటు చేసుకోవాలి. విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయాలంటే రెవెన్యూ, పోలీసు, ఫైర్ శాఖల అనుమతితో గుర్తించిన స్థలాలలోనే విక్రయయాలు చేయాలి. లైసెన్స్ లేకుండా, నిబంధనలు పాటిం చకుండా టపాసులు విక్రయిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాము.

**శ్రవణ్, ఫైర్ ఆఫీసర్, షాద్‌నగర్**